# కొత్త స్వరాలు



దాసరి శిరీష

# Kotta Swaraalu

(Anthology of short stories in Telugu)

**By Dasari Sireesha**

© Author

First Edition: January 2018

**Published by: Aalambana Prachuranalu**
HIG 85, APHB Colony,
Balaji Nagar, Kukatpally, Hyderabad - 500072
Phone: 040-23055904, 9440103189
email: aalambana.sireesha@gmail.com

*Cover Page Image Courtesy: Public Domain, Internet*
*Typesetting*: Kolluri Soma Sankar

*Copies available at:*
**All Leading Book Shops**
*and with the publisher.*

For eBook:
**www.kinige.com**

Printed at:
**Rainbow Print Pack,**
Ameerpet, Hyderabad 500016
Ph: 040-23731620, 23741620

**₹ 120/-**

# ఇందులో...


కృతజ్ఞతలు v

నా మాట.... vii

ఆత్మవిశ్వాసానికి, ఆత్మావలోకనానికి ఆలంబన "కొత్త స్వరాలు"
– బి.ఎస్. రాములు ix

స్త్రీ మనసును ఆవిష్కరించిన కథలు
– జ్యోతి xvi

* * *

01. దారి ఎటు? 01
02. లాహిరి 10
03. స్వప్న ఫలాలు 22
04. స్మృతులు వదలవు 34
05. అల 42
06. కొత్త స్వరాలు 48
07. 'సీటు'లేని వాడవని దిగులుచెందకు! 60
08. నిజానిజాలు 65
09. నాకూ కావాలి! 67
10. ఆలంబన 77
11. పరిభ్రమణం 80
12. విభావరి 88
13. నువ్వూ–నేనూ–ప్రకృతీ 94
14. వైరుధ్యం 101
15. తీర్పు 104
16. వర్షంలో ఒక రోజు 107
17. ఏది గమ్యం? 122

# దారి ఎటు?

పెళ్ళి కొడుకు స్ఫురద్రూపి. సాత్వికంగానే ఉన్నాడు. పనికి మాలిన ప్రశ్నలతో లలితని వేధించడం లేదు.

అసలే పెళ్ళి చూపుల తంతు పట్ల ఎంతో వ్యతిరేకత పెంచుకున్న లలిత అందరమ్మాయిల్లాగానే తండ్రి ధర్మాలని గుర్తించి, తలవంచే యువతుల్లాగానే కించపడుతూ అప్పుడప్పుడూ పెళ్ళి చూపుల్లో బుద్ధిగా కూచుంటోంది. వింత అనుభవాలను ఎదుర్కొంటోంది.

అతను సంస్కారవంతంగానే ప్రశ్నిస్తున్నాడు. ఆమె నిర్లిప్తంగా జవాబిస్తోంది.

"మీరేదో జాబ్ చేస్తున్నారనుకుంటా?"

అవునన్నట్టు తలాడించి ఆ ఫాక్టరీ పేరు చెప్పింది.

కాస్సేపు లలితతో క్రిష్ణారావ్‌తో మాటాడాక అతను నిర్మొహమాటంగా తన అభిప్రాయం చెప్పాడు. "ఆడవాళ్ళ చదువు పట్ల గాని, ఉద్యోగాల పట్ల గాని అభ్యంతరం ఉన్న వాడ్ని గాను. మా అక్కయ్య కూడా టీచరే. కాని మా ఇంట్లో మా అమ్మగారి ఆరోగ్యం బావుండదు. తమ్ముడూ, చెల్లి కాలేజికి వెళ్ళిపోతారు. రోజుకు ఇరవయి కిలోమీటర్లు దూరం వెళ్ళాలి నేను ఆఫీసుకి. ఈ లోపల అమ్మెలా ఉందో అని టెన్షన్ మా అందరికీ. అరమరికల్లేకుండా ప్రేమించి ఆదరంగా చూస్తూ, ఇంట్లో అన్నీ నిర్వహించుకోగల భాగస్వామి కావాలి. కట్నకానుకలు అవసరం లేదు. నాక్కావలసింది సభ్యతా సంస్కారం గల స్త్రీ. మాతో కలసిపోగలిగిన స్త్రీ!"

"ఈ రోజుల్లో భార్యాభర్త లిద్దరూ సంపాదిస్తే గాని ఈ సిటీలో కుదరదు" కూతురి చూపులు అర్థం చేసుకుంటున్న క్రిష్ణారావ్ అన్నాడు.

"నిజమే. కాని ఆ సంపాదన వల్ల ఎన్నో కుటుంబాల్లో సుఖశాంతులు కరువవుతున్నాయి. పిల్లలకి సరైన ప్రేమ దొరకదు. కేవలం నా కుటుంబం పట్ల నాకున్న స్వార్థం వల్ల, నా స్వంత జీవితం నిర్మలంగా సాఫీగా జరిగిపోవాలన్న ఆశవల్ల లలితగారు ఉద్యోగం మానాలని రిక్వెస్ట్ చేస్తున్నాను" చిరునవ్వు నవ్వాడు.

అతడు చాలా నచ్చాడు లలిత తల్లికి. మొదట్నించి లలిత భావాలని స్వేచ్ఛగా ఎదగనిచ్చిన క్రిష్ణారావ్ ఒక పక్క పెళ్ళికొడుకు చంద్రాన్ని మెచ్చుకుంటూనే తనకి తెలిసిన తన కూతురి ఆశయాలన్నీ గృహిణిగా స్థిరపడడానికే ఇప్పుడు

పనికొచ్చేసరికి ఆమె నైరాశ్యాన్ని ఊహించలేక కళవళ పడ్డాడు. కాని కట్నం అక్కర్లేదంటూ ఇంతవరకూ ఎవరూ రాలేదు. ఇది ఒక రకంగా లలితకి వ్యక్తిగతంగా విజయమే. ఆ రాత్రి నిద్ర పట్టలేదు లలితకి. తను కేవలం లలితగానే ఎదిగి స్థిరపడడానికి అనువైన పరిస్థితులు ఇంటా బయటా లేవు. అవసరమైతే తన ఆశయ సిద్ధి కోసం పెళ్ళి మానేసేటంత కఠోరమైన నిగ్రహం, నిర్ణయం తనకేమీ లేవు. కానీ వైవాహిక జీవితంలో తన స్థానమేమిటో నిర్ణయమైపోయింది. ఒక రకంగా తన భవిష్యత్ మొత్తం చేసుకోబోయే వ్యక్తి నిర్ణయాల మీదే ఆధారపడి ఉండడం ఎంత దయనీయం?

తెల్లవార్లూ ఆలోచించి మధనపడి తన నిర్ణయం తెలియజేసింది. చంద్రం మానసిక పరిధిని తను అంచనా వేయలేకపోతోంది గాని అతనేమిటో అనేది స్పష్టంగా నిజాయితీగా చెప్పాడు. భ్రమలో పెట్టలేదు.

పెళ్ళి నిర్విఘ్నంగా జరిగిపోయింది. మగపెళ్లివారిగా వాళ్ళు ఎటువంటి ఇబ్బందులూ పెట్టలేదు. వీళ్ళేమిస్తే అది సంతోషంగా పుచ్చుకుని సౌమ్యంగా ప్రవర్తించారు. బంధువులూ స్నేహితులూ లలిత అదృష్టాన్ని పదేపదే పొగుడుతుంటే లలిత తనలో తలెత్తుతున్న అసంతృప్తితో అణచి వేసింది. కొన్నాళ్ళ తర్వాత అతన్ని కన్విన్స్ చేసి తమ ఉద్యోగంలో చేరవచ్చు అనుకుంటూ ఆనందంగా అత్తవారింట అడుగుపెట్టింది.

రెండ్నెల్లు గడిచాయి. అతను చెప్పినట్లుగానే లలిత ఉపయోగం ఉదయం ఆరింటినించీ రాత్రి పదింటి వరకూ కనిపిస్తూనే ఉంది. మధ్యాహ్నం మాత్రం ఓ రెండు గంటలు విశ్రాంతి. అత్తగారూ మరిది ఆడబిడ్డ అందరూ లలిత మీద ఆధారపడ్డవాళ్ళే. అందరూ ప్రేమగా ఉండడం వల్ల లలిత శ్రమ పడడానికి వెనుకాడడం లేదు గాని జీవితం ఇంతే అనుకుంటే మాత్రం చాలా దిగులనిపిస్తుంది.

తను బి.యస్సీ, అతను ఎమ్మెస్సీ అతను చదువు వల్ల బాధ్యతగల కొడుకుగా, అన్నగా భర్తగా ధర్మాలు నిర్వర్తిస్తుంటే తన చదువు మాత్రం కేవలం పెళ్ళికి ఓ అర్హత మాత్రమే అయింది.

ఎందుకీ వైరుధ్యం?

తన అభిరుచులూ సమాజంలో స్త్రీ స్థానం పట్ల తనకు తలెత్తుతున్న కొత్త కొత్త సందేహాలూ, జిజ్ఞాసా ఇవన్నీ అవతలికి నెట్టి కేవలం ఓ గౌరవప్రదమైన వంటమనిషిగా, ఇంకొన్ని అదనపు బాధ్యతలతో భార్యగా మాత్రమే జీవించడానికి

# స్వప్న ఫలాలు

పిండారబోసినట్టున్న వెన్నెల్లో పరిసరాలన్నీ వెన్నెల స్నానం చేస్తున్నట్టు తళతళలాడుతున్నాయి. ప్రశాంతంగా చాప మీద పడుకుని కూనిరాగాలు తీస్తున్న అమ్మ అద్భుతంగా దేవతలా అనిపిస్తోంది ప్రశాంత్‌కి. పరీక్షల భారం వదలడంతో మనస్సు దూదిపింజకన్నా తేలిగ్గా ఉంది. అమ్మ దగ్గర ఇంత తీరిగ్గా పడుకుని కులాసాగా కబుర్లు చెప్పడం ఎపుడోగాని వీలు కాదు. నడుము చుట్టూ చెయ్యేసి "అమ్మా" అన్నాడు గారంగా.

"చెప్పు నాన్నా"

"మనం సెలవల్లో తాతగారింటికి వెడదాం"

"ఇప్పుడా!"

"మరీ! పోయిన ఏడాది కూడా వెళ్లలేదుగా"

"నీకు సెలవుల్లో మంచి కోచింగ్..." మనోజ మాటలు పూర్తి చేయనీయకుండా సున్నితంగా ఆమె నోటి మీద చెయ్యి వేసి "కోచింగ్‌లూ గీచింగ్‌లూ ఏమీ వద్దు. మనం వెడదాం. అమ్మమ్మ మీదా, తాతగారి మీదా నాకు చాలా బెంగగా ఉంది" అన్నాడు విచారంగా.

మనోజ ఏదో చెప్పబోయేలోగా ప్రకాశ్ ఈల పాట వినిపించి అటు తిరిగింది. తల్లి దగ్గర పడుకున్న ప్రశాంత్‌ని చూసి నవ్వి "రేపు నేనూ, బాబుగాడూ విజయవాడ వెడుతున్నాం" అన్నాడు.

"అక్కడ నుంచి బందరు వెడదాం, ఏం నాన్నా" ప్రశాంత్ తల్లి దగ్గర్నుంచి లేచి తండ్రి చెయ్యి పట్టుకుని నమ్మకంగా నవ్వాడు. కాని తండ్రి కారణం వివరించగానే హతాశుడయ్యాడు. ప్రతి వేసవి సెలవుల్లో ఈ ఇద్దరూ తన కోసం పడే ఆరాటం చూస్తూంటే చాలా కోపం వస్తుంది.

అనలు తన గురించి అన్నీ వీళ్ళే నిర్ణయించేసి అప్పుడు చెబుతారు. ఇదేమిటని ప్రశ్నిస్తే బుజ్జగించి ఏవేవో కథలు చెప్పేసి వాళ్ల దారిలోకి మళ్ళిస్తారు. అసలు పోయిన సంవత్సరం తొమ్మిదో తరగతి అవగానే పదో తరగతి ఫౌండేషన్ కోర్స్ అంటూ ఎక్కడికి పోనివ్వకుండా ట్యూషన్‌కి తరిమారు. మళ్ళీ ఇప్పుడిలా...

ప్రశాంత్ కళ్లల్లో నీళ్ళు తిరిగాయి.

"కోచింగ్ సెంటర్స్ ఇక్కడా ఉన్నాయి కదా. ఇక్కడే తీసుకుంటాన్లే! విజయవాడ వెళ్లను" అన్నాడు బాల్కనీ దగ్గరకు నడుస్తూ. ఒక్కసారిగా మనసంతా చేదు తిన్నట్టుగా పాడయింది. ప్రకాష్‌కి కొడుకు బాధ అర్థమయింది. మాధవ్ అంకుల్ వాళ్ళబ్బాయిని చేర్పించి మరీ ఫోన్ చేశారని చెబుతూ 'నీకు మంచి కంపెనీ అనీ' బుజ్జగిస్తూ సర్దిచెప్పి కొడుకు కండీషన్ ప్రకారం నాలుగు రోజుల తర్వాత మాత్రమే విజయవాడ ప్రయాణం పెట్టుకున్నాడు. వెళ్లడానికి ఒప్పుకున్నాడు ప్రశాంత్. ఈలోపల ఫ్రెండ్స్‌తో ఓ రెండు సినిమాలు చూసేసి కాలనీలో అందరికీ చెప్పేసి తండ్రితో వెళ్ళిపోయాడు. కొడుకు వెళ్ళడం మనోజకి బాధగానే ఉందిగాని ఏం చేసినా వాడి భవిష్యత్తు కోసమే కదా అని మనస్సుకు సర్దిచెప్పుకుంది.

ఎపిఆర్‌జెసి కోచింగ్ గురించి ఆ ఎండల్లో ఆ చుట్టుపక్కల నుంచి చాలామంది పిల్లలే వచ్చారు. మాధవ్ అంకుల్ కొడుకు రాజు తోడున్నా ఈ క్లాసులకి వెళ్లడం, ఎండలో నడిచి దూరంగా మెస్‌కి వెళ్లడం రావడం ఇదంతా చిరాగ్గా అనిపించేది. ఒక్కోసారి రకరకాల ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలందరినీ చూస్తే సరదాగానూ అనిపించేది. ఒక నెల గడిచేనరికి టెన్త్ రిజల్ట్ వచ్చాయి. ఫస్టు క్లాసు వచ్చిందని ఫోన్ వచ్చింది. ప్రశాంత్‌కి చాలా సంతోమమనిపించింది. ఆ సంతోషపు వేడుకలో ఓ నాలుగు రోజుల పాటు అందరూ ఇళ్ళకి వెళ్ళి రావచ్చు అని పర్మిషన్ ఇచ్చేశారు ప్రిన్సిపాల్.

హఠాత్తుగా వచ్చిన ప్రశాంత్‌ని చూసి ఆశ్చర్యపడ్డారు ప్రకాష్ మనోజలు.

"ఎలా ఉంది కన్నా అక్కడ?" అంది తల సవరిస్తూ.

"ఏం బాగోలేదు" అని చెప్పబోయి 'ఎందుకులే అమ్మ బాధపడుతుంది' అనుకుంటూ "పర్వాలేదు బాగానే ఉంది, కాని టెన్త్ రిజల్ట్ వచ్చాక నలుగురు పారిపోయారు" అన్నాడు విచారంగా.

"నువ్వు స్కూలు ఫస్టయినా వస్తావని అనుకున్నాంరా. మన కాలనీలో రమ్యకి, కిషోర్‌కి స్టేట్ ర్యాంక్స్ వచ్చాయి" అన్నాడు ప్రకాష్ నిష్ఠూరంగా.

"ఈ ఎగ్జామ్ రాశాక ఇక్కడ లోకల్‌గా నాలుగైదు కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్‌కి ఎంట్రన్స్ రాయాలి. ఇంటర్, కష్టపడి ఎంసెట్ లాగించావంటే ఇక నీ భవిష్యత్తుకి ఢోకా ఉండదు." మనోజ అప్పుడే కొడుకుని డాక్టర్ వేషంలో ఊహించుకుని ఆనందిస్తూ నవ్వింది.

ప్రశాంత్ ఏమీ మాట్లాడలేదు. నిద్ర లేస్తే చాలు ఇంటా బయటా అందరూ

# కొత్త స్వరాలు

అప్పటికి గంటపైగా అయింది వాళ్ళిద్దరూ ఎదురు చూడడం ప్రారంభించి. సునీతకు విసుగ్గా, అలసటగా ఉంది. రవి ఒక్కడే నిర్భయంగా మాటాడలేడని లలిత బదులుగా తను వచ్చింది.

"వీరి మిసెస్ కూడా ఎం.ఎల్.ఏగా పోటీ చేస్తోంది ఆంటీ. అందుకే అటువైపు ఆ రష్. ఈ వరండా వైపు హాలులో ఈ సార్‌తో పనున్నవాళ్ళంతా వెడుతున్నారు. తింటే తిన్నారు గాని చాలా మంచి వ్యక్తి" రవి అన్నాడు.

"అవునవును. కంపాషనేట్ గ్రౌండ్‌లో ఇచ్చే ఉద్యోగం గురించి డీల్ చేయడానికి కూడా రేటు పెట్టిన...."

"హుష్. అసలీ గవర్నమెంట్ అంతా అంతే ఆంటీ".

అదో రకంగా నవ్వి తల నొక్కుకుంటూ చుట్టూ చూసింది. ఏపుగా పెరిగిన చెట్ల మధ్య ఆ బంగళా చాలా ముచ్చటగా, హుందాగా ఉంది. గేటు వరకూ నున్నగా వేసిన రోడ్డు, అటూ ఇటూ లాన్ మధ్య మధ్య ఎన్నో రకాల పూలమొక్కలు, ఒకవైపు పార్క్ చేసిన మారుతి వ్యాన్. ఆ ఇల్లూ, ఆ పరిసరాలూ చాలా అందంగా ఆహ్లాదకరంగా, అంతకుమించి ఖరీదుగా ఉన్నాయి.

స్టేట్ గవర్నమెంట్లో తను ఉద్యోగం వదిలేసి చాలా ఏళ్ళయింది. అసలీ రాష్ట్రమే వదిలేసి బతికింది ఇన్నాళ్ళూ.

"ఆ ఐదుగురూ మాటాడి వచ్చేస్తే తర్వాత మనమే" రవి ఉత్సాహంగా అన్నాడు లాన్లో కూచున్న మనుషులని చూపిస్తూ.

ఓ గవర్నమెంట్ అధికారికి... అతనెంత గొప్ప ఆఫీసరయినా గాని ఇంత డిమాండా? అవినీతికి ఇంత ఆర్భాటంగా పట్టం కడుతున్నారా జనమంతా! లేక న్యాయానిక్కూడా గత్యంతరం లేక రవిలాంటి వాళ్ళు అన్యాయపు దారుల్లో వెదకడానికి వస్తున్నారా? ఎందుకో అనుకోకుండా శ్రీనివాస్ గుర్తుకొచ్చాడు. అటువంటి వ్యక్తుల నిజాయితీ, నిర్భయం గొప్ప కాంతితో ఎంతోమందికి వెలుగు చూపిస్తాయి. చాలా జాగ్రత్తగా అతన్తో స్నేహం కాపాడుకుంటూ వచ్చిన తను ఏదో అలసత్వంతో బ్రేక్ తెచ్చుకుంది. జీవిత ప్రవాహంలో ఈదుకుంటూ ఎవరెక్కడ నిలబడ్డారో తెలియనంత గ్యాప్ ఏర్పడిందీ పదేళ్ళలో.కుళ్ళిన వ్యవస్థకు మందు వేసి కట్టు కట్టగలిగేది శ్రీనివాస్ లాంటి దీక్షాపరులే. ఈ రవికి అతని గురించి చెప్పాలి. కొంత టైమ్ పాసవతుంది. రవికి ఇంకాస్త ప్రపంచం తెలుస్తుంది.

సునీత కబుర్లలోకి దిగేసరికి రవికి ఉత్సాహం పొంగుకొచ్చింది. బుద్ధిగా చెవులు రిక్కించాడు.

⁂

అధికారి గదిలోంచి కేకలు వినిపిస్తున్నాయి. ఎదురుగా ఎవరున్నారో తెలియడం లేదు. సునీత కుతూహలంగా భయంగా హాల్లో అందరివైపూ చూసింది. కళ్ళతో కొంతమంది మాటాడుకుంటున్నారు.

కాసేపటికి ఇంకో గొంతు ముందు మెత్తగా మంద్రంగా సాగి ఆ తర్వాత తీవ్రమయింది.

"ఎందుకొచ్చిన సంధిప్రేలాపన? రాత్రింబవళ్ళూ చాకిరీ చేస్తాడుగాని వీడు తినడు, ఇంకొకరికి పెట్టడు. అయ్యగారు అన్నారంటే అనరా" సీనియర్ క్లర్క్ ఈశ్వర్రావ్ మెల్లగా గొణిగాడు.

"అసలా చెక్ పోస్టు దగ్గర్నించి లాగేస్తే సరి." ఇంకొకతను అన్నాడు. సునీత కళ్ళు ఆగంతుకుడి కోసం చూశాయి. ఈ ఆఫీసులో చేరి నెలే అయింది. స్టాఫంతా తమాషాగా ఉన్నారు. తమకన్నా పైవాళ్ళతో అతి వినయంగా మెలగడం, కిందవాళ్ళమీద కేకలేయడం తప్ప ఎవరికీ సొంత వ్యక్తిత్వం ఉన్నట్లు లేదు.

సన్నగా, పొడుగ్గా ఉన్న ఒకతను విసురుగా వచ్చి ఓ మూలకి వెళ్ళి సొరుగు లాగి తర్వాత ఏదో రాయడం ప్రారంభించాడు. అతని మొహం సరిగ్గా కనపడడం లేదు. బట్టలు నలిగున్నాయి. క్రాఫు చెదిరిపోయింది. అలా లంచ్ అవర్ వరకూ అతనేదో మధ్య మధ్య చూస్తూ డ్రాఫ్ట్ చేస్తూనే ఉన్నాడు. ఒకసారి ఏదో టైప్ చేసుకున్నాడు చాలా స్పీడుగా. 'ఎవరూ పరిచయం చేయరే' సునీత స్తబ్దుగా ఉన్న కొలీగ్స్‌ని మనసులో విసుక్కుంది. లంచ్ అవర్లో తనే వెళ్ళి పరిచయం చేసుకుంది. బదులుగా అతను నిర్లిప్తంగా నవ్వాడు.

"మీరు రోజూ ఆఫీసుకి రానక్కర్లేదా?"

"చెక్ పోస్ట్ డ్యూటీ నాది. అయినా ఏదో ఒక టైమ్‌లో ఇక్కడకొచ్చి కొన్ని సబ్మిట్ చేయాలి. పైగా, పదిహేను రోజులు లీవ్‌లో ఉన్నాను"

సంభాషణ ఎలా పొడిగించాలో తెలియలేదు. శ్రీనివాస్‌ది ఎక్కువగా మాటాడే స్వభావం కాదనిపిస్తోంది. నిరాశగా తన టేబుల్ దగ్గరకి నడిచింది. ఆఫీసు మొత్తానికి తనొక్కతే లేడీ క్లర్క్. అందరూ పిల్లల చదువుల గురించో కుటుంబ సమస్యల గురించో, వసూళ్ళ గురించో మాటాడతారు గాని ఇంకే టాపిక్స్ మాటాడరు. తెలిసీ తెలియని రాజకీయాలు మాత్రం అందరూ

# నాకూ కావాలి

చేతిలో పాటల  పుస్తకంతో అసహనంగా అటూ ఇటూ తిరుగుతున్నాడు రమేష్. ఆర్కెస్ట్రా అంతా సిద్ధంగానే ఉంది. విసుగ్గా వాచీ చూసుకున్నాడు.

"ఈ పెళ్ళయిన వాళ్లతో ఇదే చిక్కు గురూ. కళ మీద ఆశ చావదు, రిస్క్ తీసుకోలేరు. అన్నీ తెములు్చకొచ్చేసరికి పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది" కృష్ణ వక్కపొడి అందరికీ అందిస్తూ అన్నాడు.

"మనమంతా పెళ్లయిన వాళ్ళం కాదా?" చిరాగ్గా అన్నాడు తబలిస్ట్ మూర్తి.

"మన సంగతి వేరు"

"అంటే?"

"లేడీస్ కుండే బాధ్యతలూ... బరువులూ..." ఇంకేదో అనబోయి రమేష్ మూడీగా చూడడం గమనించి కృష్ణ ఆగాడు. రమేష్ మొహం చాలా అలసటగా ఉంది, ఎప్పుడూ ఏదో సాధించాలనే తాపత్రయం, తహతహ ఆ కళ్ళల్లో ఆరాటంగా కదులుతూ ఉంటాయి. మళ్ళీ ఆ చూపుల్లోనే ఏదో నిరాశ, అస్థిమితం జత కలుస్తుంటాయి. "వీళ్ళున్నారుగా గురూ! లాగించేద్దాం" అన్నాడు, పద్మ రమలని చూపిస్తూ

రమేష్ మొహమాటంగా కణతలు రుద్దుకున్నాడు. మూర్తి, కృష్ణ అతని వైపు సానుభూతిగా చూశారు. ఇహ తప్పలేదు బలవంతంగా మూడ్ తెచ్చుకున్నాడు. నీరసంగా స్వరం చెప్పాడు, ఉన్న నలుగురూ ఉత్సాహంగా అందుకున్నారు. అందులో ఒకరికి శృతిబోయింది.

రమేష్‌కి రిహార్సల్ జరపలేననిపించింది. అసలు కొత్త పాటలు నేర్చే ముందు ప్రారంభంలో తను ఆరాధించే ఆ మాధుర్యపు ధ్వని వినిపించకపోతే చాలా డల్‌గా అనిపిస్తుంది. ఆ గొంతులో శ్రావ్యత, భావుకత తనని కట్టి వడేస్తాయి. ఆమె ఆలాపనలో సంస్కారపు జిలుగు తనని పులకింపచేసి కొత్త ఊపిరి పోస్తూ మరిన్ని కొత్త కొత్త బాణీలు, ప్రయోగాలు చేయిస్తుంటుంది. అలా అలవాటు పడ్డ తను ఇంత పేలవంగా నేర్పలేడు. ఏదో అనబోయి గుమ్మంవైపు చూశాడు. వెంటనే కళ్ళు మెరిశాయి. ఒక్కసారిగా మూడ్‌లోకి వచ్చేశాడు. ఆ తర్వాత నిరాటంకంగా సాగిపోయింది ఆ సాధన. ఎనిమిది దాటాక ఒక్కొక్కరే బయల్దేరడానికి రెడీ అయ్యారు. వెహికల్స్ ఉన్న వాళ్ళు అదే రూట్ వాళ్ళని డ్రాప్

చేయడానికి సిద్ధమయ్యారు. చివరకి మంజుల మాత్రం మిగిలిపోయింది.

"ఎలా వెడతారు?" ఆమె సందేహంగా నిలబడడంతో రమేష్ అడిగాడు.

"నన్ను... కొంచెం లకడీకాపూల్ బస్టాపు దగ్గర.... డ్రాప్ చేస్తే" మొహమాటంగా నవ్వింది. "విత్ ప్లెజర్. ఒక్క పది నిమిషాలు వెయిట్ చేయండి. కృష్ణ ఎందుకో కిందకి వెళ్ళాడు. రాగానే వెళ్ళిపోదాం." మృదువుగా అన్నాడు, "రండి..." అంటూ బాల్కనీలోకి దారి తీశాడు.

దీపాలతో సింగారించుకున్న నగరం శోభాయమానంగా ఉంది. జన సాంద్రతతో ట్రాఫిక్‌తో భరించలేనంత సందడిగా తయారయింది. దూరంగా హిల్స్ మీద కట్టడాలనీ, వెలుతుర్నీ పరీక్షగా చూస్తూ ప్రశాంతంగా "మంజులా" అన్నాడు.

"చెప్పండి"

"చాలా రోజుల్నుంచీ గమనిస్తున్నా. మీరు రిహార్సల్స్‌కి బలవంతంగా అటెండవుతున్నారు"

"నిజమే"

"కారణం?"

విచారంగా నవ్వింది. రమేష్ ఆమె వైపు ఆర్ద్రంగా చూశాడు. మంజుల వెంటనే సమాధానం చెప్పలేదు. అతను ఈ విషయం గురించి మరీ పర్టిక్యులర్‌గా ఉన్నాడు అనుకున్నాక చెప్పింది.

"కేవలం నా పాటలు ఇష్టపడి పెళ్ళి చేసుకున్న రమణ పిల్లలు పుట్టాక చాలా మారిపోయాడు. ఇలా రిహార్సల్స్ పేరుతో నేను బయటకి రావడం అతనికి కష్టంగా అనిపిస్తోంది. వారానికొకసారి ఓ మూడు గంటల సేపు పిల్లల్ని చూసుకోవడానికి కోపంగా ఎగురుతున్నాడు".

రమేష్ కళ్ళ ముందు మంజుల మీద మండిపడుతున్న రమణ రూపం, చెమ్మగిలిన కళ్ళతో నిలబడ్డ మంజుల కదిలారు. ఆ ఊహా దృశ్యం అతని మనస్సుని కలుక్కుమనిపించింది. ఎంతో సమర్థత, తెలివితేటలు కళలు ఉన్న స్త్రీలంతా ఇలా సంసారపు రొచ్చులో పురుషాధిక్యతలో తమ సహజత్వాన్ని కోల్పోయి కేవలం గృహిణులుగా మాత్రమే స్థిరపడిపోతున్నారు.

ఒక ఆర్టిస్ట్ ఆవేదన ఇంకో ఆర్టిస్ట్‌కి మాత్రమే అర్థమవుతుంది. కోయిలలా పాడే మంజుల... కేవలం పాటల్లోనే జీవించగలిగి తాదాత్మ్యం చెందే మంజులని

# నువ్వూ - నేనూ - ప్రకృతీ

చేతిలో రెపరెపలాడుతున్న శ్రీకాంత్ రాసిన ఉత్తరాన్ని అలాగే ముఖానికి అద్దుకుని గట్టిగా శ్వాస ఎగబీల్చాడు సారథి. ఎన్నో జ్ఞాపకాల పరిమళాలు ఎదనిండా కమ్ముకున్నాయి. ఈ రోజుల్లో ఉత్తరాలు అందుకోవడమే అపురూపం అనుకుంటూ, ముచ్చటగా మూడవసారి మళ్ళీ చదువుకున్నాడు. తర్వాత మరునాటి ప్రయాణం గురించి మిగిలిన ఇద్దరు మిత్రులకీ ఫోన్ చేసి వాళ్ళతో 'ఊఁ' అనిపించాడు.

అందరికంటే ముందు ఆ ఊరు చేరిన శ్రీకాంత్ "మనందరి బాల్యం గడిచిన ఈ ఊళ్ళో మీకో సర్‌ప్రయిజ్" అంటూ ఊరించి, ప్రసాద్ భార్య నిర్మలని కూడా తీసుకురమ్మని ప్రత్యేకంగా చెప్పాడు. నలుగురూ పదవ తరగతి వరకూ దాదాపు అక్కడే చదివారు. తనూ, ప్రసాద్ నిర్మలా ఉదయమే చల్లటి వేళ బయల్దేరాలి. ఈ మధ్య అందరూ కలిసి గడిపిందే లేదు. ఈ యాంత్రికతలో ఎక్కడో కొన్ని స్పందనలు ఇంకా ఉండబట్టి అప్పుడప్పుడు కలసి కబుర్లు కలబోసుకుంటూ ఉంటాం. తమకంటే ఆర్థికంగా పై మెట్టు మీదున్నాడు శ్రీకాంత్. అందుకే ఏ భూములో కొనడానికి ముందే ఆ ఊరు వెళ్ళుంటాడు... నిష్ఠూరత, ఆత్మీయతా కలిశాయి సారథి ఆలోచనల్లో.

సూర్యోదయానికి ముందే బయల్దేరడంతో దారంతా వింత వింత శబ్దాలూ, పక్షుల పలకరింపులూ – సిటీ దాటాక ఆకుపచ్చ పొదల మీదుగా వీస్తోన్న వచ్చివాననా మెలికలు తిరుగుతున్న నల్లటి తారు రోడ్డు – ప్రయాణం చాలా బావుందనుకున్నాడు సారథి. పక్కనే కూచున్న ప్రసాద్ వాళ్ళ ఆఫీసులోని రాజకీయాలు వెల్లడిస్తున్నాడు. వెనుక సీట్లో నిర్మల కునుకుతీస్తోంది. "పాపం శ్రీకాంత్ గాడికి ఎంత డబ్బు యావ ఉన్నా ఇటువంటి ప్రోగ్రామ్స్ అరేంజ్ చేయడమంటే చాలా ఇష్టం" అన్నాడు సారథి .

దారిలో ఒక పాక హొటల్ దగ్గర కారాపి, అక్కడే పెసరట్టూ, టీ తీసుకుని మళ్ళీ బయల్దేరారు. లేత ఎండ చెట్టూ చేమని అలవోకగా స్పర్శిస్తోంది. 'ఈ ప్రయాణం చాలా బావుంది' సారథి నాలుగోసారి అనుకోకుండా ఉండలేకపోయాడు.

***

ఊరి చివరున్న గెస్ట్‌హౌస్ బయట నిలబడి అందరికీ ఆప్యాయంగా స్వాగతం పలికాడు శ్రీకాంత్. కారు దిగి చుట్టూ ఉన్న పరిసరాల్ని పరికించి

చూశాడు సారథి. నిటారుగా నిలబడ్డ వేపచెట్లు జతగా తలలూపసాగాయి. దూరంగా చిన్న చిన్న మడుగుల్లో కొంగలు అప్పుడప్పుడూ ఒంటికాలి జపం చేస్తున్నాయి. బాగా దూరంగా పొలాల కవతల కొండ దిగువన రైలు కూత పెడుతూ, వయ్యారంగా మెలికలు తిరుగుతోంది.

“ఓహ్ ... వండర్‌ఫుల్” సారథీ, ప్రసాద్‌లు మెచ్చుకోలుగా శ్రీకాంత్ వైపు చూశారు. నిర్మల బంగళా చుట్టూ ఒకసారి చూసొస్తానని కదిలింది.

“అదిగో ఇక్కడ్నుంచే మన హైస్కూలు కనిపిస్తోంది. నిజంగా ఎంత కులాసాగా, నిర్విచారంగా గడపొచ్చురా ఇక్కడ మనం... సిటీలో ఆ కాంక్రీట్ జంగిల్లో.. అపార్ట్‌మెంట్ బతుకులతో... ఛా... ఛా...” అన్నాడు సారథి పెదవి విరుస్తూ.

“నీ సోది ఆపరా. అదిగో రాములవారి గుడి. అది మాత్రం చెక్కు చెదరలేదు” ఉత్సాహంగా అన్నాడు ప్రసాద్.

“మన భారతీయులకి భక్తి ఎక్కువ కదా! గుడిసెలు నేలమట్టం చేస్తారు కాని గుడుల జోలికి అంత తొందరగా పోరు. ఓపికుంటే పదండి కాసేపు అలా నడుద్దాం” అన్నాడు శ్రీకాంత్. కొంతమేర ఊరు చుట్టి వచ్చి ఎత్తుగా ఉన్న గెస్ట్‌హౌస్ వరండాలో కూలబడ్డారంతా. కొత్త ముఖాలను చూసిన పిచుకలు హడావిడి చేస్తున్నాయి.

“ఈసారి శ్రీకాంత్‌లో మార్పు కనిపిస్తోంది” అంటూ నిర్మల తమాషాగా చూసింది.

“నా బుద్ధేమీ మారలేదు గాని చిన్న చిన్న కనువిప్పులూ, జ్ఞానోదయాలు అవుతున్నాయంతే!.”

శ్రీకాంత్ మాటలకి ఒకరివైపు ఒకరు అర్థవంతంగా చూసుకుని నవ్వుకున్నారు.

***

సాయంత్రం ఉల్లిపాయ పకోడీలూ, కొబ్బరి లౌజూ జిహ్వని తట్టి లేపాయి. టీ తాగేసి షికారుకి బయల్దేరారు నలుగురూ. ఊరు కొంత మారినా మరీ వాళ్ళు ఊహించినంతగా మారలేదు. పాత దుకాణాలు అలాగే ఉన్నాయి. ప్రహరీ గోడల పెంకుటిళ్ళు కొన్ని మిగిలాయి. డాబా ఇళ్ళ అరుగుల మీద కొందరు ముసలివాళ్ళు కళ్ళకి చేయి అడ్డం పెట్టుకుని, కళ్ళు చిట్లించి చూస్తూ “ఎవరూ... శ్రీకాంత్ బాబా?” అంటున్నారు.

# వర్షంలో ఒక రోజు

"ఇంక చాలిద్దాం విసుగు పుడుతోంది" ప్రసాద్ చిరాగ్గా పేక అవతల పారేశాడు. అప్పటికే ఓపికగా నాలుగు గంటలు ఆడి అలసిపోయిన మిత్రులకు కూడా విసుగు కలిగింది. బయట కాలు పెట్టడానికి వీల్లేకుండా మూడ్రోజుల నుండి కుండపోతగా వర్షం కురుస్తోంది. స్నేహితులు, సినిమాలు, క్లబ్బులు బాగా అలవాటైన మిత్రబృందం ఇంట్లోనే కాళ్ళు ముడుచుకు కూర్చోలేక యమ యాతన పడతున్నారు. ప్రసాద్ రమ్మని ఫోను చేయడంతో వర్షంలోనే రాజారావ్ కార్లో అందరూ ప్రసాద్ ఇంటికొచ్చారు. చలి తగలకుండా, వెచ్చదనాన్నిచ్చే దుస్తులు ధరించి, వేయించిన జీడిపప్పులు తింటూ, మధ్య మధ్య కాఫీ, సిగరెట్లు త్రాగుతూ ఆ నాలుగు గంటలు బాగా ఎంజాయ్ చేశారు. కాని రోజంతా అలా గడపాలంటే కూడా బోరనిపించింది.

రివ్వుమని గాలి వీయడంతో కిటికీ తలుపులు శబ్దం చేస్తూ టపటప కొట్టుకున్నాయి. ప్రసాద్ లేచి లైటు వేసి, జల్లు పడకుండా కిటికీ రెక్కలు మూసేసి వచ్చి కూర్చున్నాడు.

జయరాం ఫ్లాస్కులో కాఫీ కప్పుల్లో నింపి, అందరికీ యిచ్చి, తనూ సిప్ చేస్తూ "ఏం చేద్దాం" అన్నాడు.

"కబుర్లేమయినా చెప్పకుందాం. మౌనంగా మాత్రం కూర్చోవద్దు. ఈ వర్షాన్ని చూస్తూంటే నాకసలే భయంగా వుంది." రాజారావ్ అన్నాడు జేబులోంచి సిగరెటు ప్యాకెట్టు తీసి అందరికీ అందిస్తూ.

"థాంక్సురా బ్రదర్! ఇప్పుడీ సిగరెట్‌గాని లేకపోతే నాకు పిచ్చెక్కేది. వర్షం వంకతో నౌకర్లు ఎవరూ ఇంటి ఛాయలకు రాలేదు. నేనూ బయటికి వెళ్ళి తెచ్చుకోలేక తెగ అవస్థ పడ్డాననుకో" గొప్ప కృతజ్ఞతతో అన్నాడు ప్రసాద్.

ప్రసాద్ మాటకి జయరాం చిన్నగా నవ్వి – "నువ్వు కథలు వ్రాస్తావు కదూ!" అన్నాడు ప్యాకట్లో మిగిలిన ఒక్క సిగరెట్టూ తీసుకొని వెలిగిస్తూ.

"ఏదో వ్రాస్తాలే. కాని ఏ పత్రికకూ పంపను."

"పోన్లే. పత్రికలకు పంపినా, పంపకపోయినా, అసలు కథలంటూ వ్రాస్తావుగదా! ఇప్పుడీ పాడు ముసుర్ని హాయిగా గడిపే ఉపాయం ఆలోచించాలి మనం. ఈ గదిలో సుఖంగా వెచ్చగా కూర్చొని ఓ కమ్మని కథ వింటూంటే యిట్టే గడిచిపోతుంది కాలం. ఏదీ త్వరగా ఏదో ఒకటి ప్రారంభించు. ఊఁ. క్విక్."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kotta+Swaralu**

* * *